

గోపీ మొహం చూస్తే మోహం కనిపిస్తుంది అతని ఆలోచనలన్నీ అమ్మాయిలపైనే! అతని కళ్ళల్లో మెదిలేది చదువు ఒకప్పుడు— అతను కలవరించేది యింజనీరింగులో సీటు ఒకప్పుడు కాని యిప్పుడు— యింజనీరింగు స్టూడెంటుగా— అతని ఆలోచనలన్నీ అందమైన అమ్మాయిలు తాకట్టుకి పట్టేరు, మంచి మంచి రంగు రంగులచీర, దానికి మాచ్ అయే జాకెట్టు, సూదిముక్కు కళ్లకు కాస్త ఎక్కువగా కాటుక, తెల్లని కోలమొహం, అందులో కళ యివంటే అతను అడక్కపోయినా చెవికోసుకుంటాడు. అతనికి గుర్తుకురాని అమ్మాయిలు పాపులు! అతనితో అప్పుడప్పుడు కొంచెం కొంచెంగా మాట్లాడె అతని క్లాస్‌మేట్ వనజ చిన్నప్పుడు అతని క్లాసులో ఫస్టు బెంచీలో కూర్చున్న ఒకానొక అందం! అతన్ని ఆమె గుర్తుంచుకున్నా లేకపోయినా అతనికిమాత్రం తలుపుకొచ్చే సరళ! అతనితో ఎప్పుడూ మాట్లాడని నీరజ అతను కనిపిస్తేచాలు రెండు మొహాలతో పలకరించే రాధ అంతా అతనిహృదయంలో టిక్కెట్టు లేకుండా పయనిస్తున్నారు. అతని హృదయం పుష్పక విమానం!

అతను విన్నాడు కాలేజీలో ఆడవాళ్ళ సంగతి యింజనీరింగులో చేరేదాకా అతనికి తెలీదు ఆడవాళ్లు అలా ఉంటారని వాళ్ళ స్నేహాన్ని పొందడం అంత సులభమని! నూరిపోసేరు అతని క్లాస్‌మేట్స్. దసరా శలవల్లో సరదా చెయ్యమన్నారు థీరీ అంతా చెప్పేరు. ప్రేమ్ చెయ్యడానికి కావలసిన కిటుకులన్నీ టూకీగా ఎఫెక్టివ్‌గా చెప్పారు "శలవలయే నా ప్రోగస్ రిపోర్ట్ యిస్తే యిక చాలు—" అన్నాడు గోపీ వాళ్లతో "దట్స్ ఫైన్— గుడ్ లక్" అన్నారు వాళ్లు

ఆ విశ్వయంతోటే ఉరకలు వేస్తూ ఇంటి కొచ్చేడు అయిన ఊర్లో తెలుసున్న ఆడ వాళ్ల లిస్టుని పరికించి పరికించి చూసేడు రాధ, జానకి, సరోజ ముగ్గురిలో ఎవరో ఎవరో ఒకరు అయితే ముగ్గురూను కాని సూర్యంగాడు పానకంలో పుడకలా తగిలేడు చదువుకి వాడు పెర్సానిఫికేషను చదువుమీదున్న శ్రద్ధ యింజనీరింగులో చేరేక వాడికి సడలించలేదు వాడి మనసులో అమ్మాయి అనే పురుగు బాధపెట్టడంలేదు శలవలయేక సెషనల్సు అందుకోసం రోజు పొద్దున్నే "ఏం చదువుతున్నావ్? ఆ చాప్టరు నోట్సుందా? ఈ చాప్టరు కష్టంగా ఉందిగురూ—" అంటూ గోపీని వేపుకు తింటున్నాడు గోపీ నాన్నగారికి సూర్యం అంటే అభిమానం తెలివైనవాడు కనుక అతను కనిపెట్టేసేడు గోపీ సిన్సియర్ స్టూడెంటు కాకుండా పోతున్నాడని రెండు మూడుసార్లు అతను ఆ కారణంచేత గోపీని మందలించేడు కాని గోపీ అంతగా లక్ష్య పెట్టలేదు సూర్యంమీద ఒళ్ళుమండి, గోపీ ఆరోజు ప్రొద్దున్నే "చదువు ప్రసక్తి తీసుకు రాకింక" అన్నాడు అతనితో సూర్యం దానికి బాధపడి "నువ్వేనా యిలా అంటున్నావు?" అని స్నేహితుడి కంఠంతో అన్నాడు "సరే నీయిష్టం నీఖర్మ" అనకూడా అని వెళ్లిపోయేడు "ఛఛ ఏమిటిలా చేసేను" అని గోపీకి అనిపించక పోలేదు కోరికల కోయిల గానం అతన్ని పైమరపిస్తూంటే అతని మాటలు అంతగా పట్టలేదు "మూడ్రోజులు చాలు వెధవ పరీక్షలకి—" అని తన్నుతాను సముదాయించుకొని సూర్యం గాడి మాటలు తెచ్చిన బాధని ధైర్యంగా ఎదుర్కొన్నాడు

జానకికోసం రెండ్రోజులు తిరిగేడు ఊర్లో లేదని వాళ్ల తమ్ముడిద్వారా అతి కష్టంమీద తెలుసుకున్నాడు సరోజకోసం బీట్లు వేసేడు కాని వాళ్ల మామయ్య ఒకతను వస్తాడులా ఉండడంచూసి ఏమైనా జరిగితే వీపు విమానం

మోత అవుతుందని గ్రహించి ఆమె ఊసుకి పోకూడదనుకున్నాడు. యిక మిగిలింది రాధ! ఆ అమ్మాయి వాళ్ళ అమ్మగారు, అతని తల్లి గారు స్నేహితులు. వాళ్ళింటికెళ్తే ఆమె ఆప్యాయంగాపలకరిస్తుంది. అనుకున్నట్లు ట్రిప్‌గా తయారై బసంతమాలతి పౌడరు బాగా బుగ్గలకి పట్టించి వెళ్లేడు వాళ్ళింటికి. "ఓహ్ ... అయితే పెద్దవాడివై పోయావోయ్ ... మాయింటికి రావటం మానేసావ్" అంది ఆవిడ కుర్చీలో కూర్చోమంటూ. గోపీ మొహమాటం, సిగ్గు కలిసిన నవ్వు నవ్వేడు. "అమ్మాయ్ రాధా, ఎవరొచ్చారో చూడు ... కామాక్షమ్మగారి కొడుకు ... యింజనీరు!!' అంటూ రాధని పిలిచింది ఆవిడ. "గుర్తున్నానా?" అంది రాధ వస్తూనే నోట ఏ మాటా రాక ఉన్నావన్నట్లు మొహం పెట్టేడు గోపి. అందంగా రాధ

(32వ పేజీ చూడండి)



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

తలనొప్పి?
తలనొప్పి?

కేవలము ఒక్క
అవేదన్®
ప్లస్

సత్వరమైన, నిశ్చయమైన
నివారణ యిస్తుంది!

SQUIBB®
SARABHAI CHEMICALS PRIVATE LIMITED
Shilpi SC 6A/74 Tel

## ప్రోగ్రెస్

(17 వ పేజీ తరువాయి)

లేకపోయినా మాట్లాడే తీరే అతని పాలిట అయస్కాంతమైంది. "యింజనీరు గారికి మేం గుర్తుంటామా చదువులేని వాళ్లం. " అంది రాధ మళ్లీ దెప్పిపొడుస్తూ. 'గుర్తుండకేం ?' అందామనుకుంటూ అలా అనకుండా సిగ్గుగా నవ్వేడు గోపి అంతే!! కాఫీ యిస్తే తాగి, "వస్తానండి" అంటూ వెనక్కి వచ్చేసాడు "అయ్యో అప్పుడేనా కాస్సేపుండు" అన్న ఆవిడ మాటల్ని వింటూ ఉందామని ఉన్నా ఏందుకో ఉండలేక, బాగా ఉక్కపోస్తూ ఉంటే "మళ్లీ వస్తానుగా" అని వచ్చేసాడు బయటికి రాగానే చల్లగా గాలి అతని మొహాన్ని లెంపకాయ కొట్టినట్లు తగిలి కాస్త హాయిని అందించినా చేతకానితనం గుర్తొచ్చి ఒంట్లో వేడిని మళ్లీ పుట్టించింది కోరిక హిమాలయమంతగ పెరిగినా దగ్గరికెళ్లేసరికి మంచులా అతను కరిగిపోయేడు

మించిపోయిందేమీ లేదిప్పుడు. సుందరంగాడ్ని కలవాలనుకున్నాడు గోపి. చదువులో ఏమీ కాకపోయినా యిలాటి విషయాల్లో వాడు చాకు! సుందరం సుందరుడుకాడు. నల్లగా, పొట్టిగా, బొజ్జా వాడూ కలిపురుషుడిలా ఉంటాడు పతివ్రతలని పేరుమోసిన దమయంతుల్ని వాడు లొంగదీసాడని అందరూ అంటూ ఉంటారు ఎప్పుడు కలిసినా వాడి అనుభవాల్ని అందరికీ వల్లిస్తూ ఉంటాడు వాడు. గోపి ఉన్నాడు ఎందుకు ? పేరుకి మాత్రం గోపాలకృష్ణుడు. పొందిన కాంతల కౌగిళ్ళు నిల్లు!! పార్కు బెంచిమీద ఒక్కడూ చెప్పుకోలేని బాధతో, అణచుకోలేని కోరికతో కూర్చున్నాడు గోపి చీకటి పడింది చందమామ తెల్లగా అందంగా ముద్దొస్తూ ఉన్నాడు చల్లని, తెల్లని కాంతిలో పార్కు, చెట్లు, పూలమొక్కలు . అక్కడా అక్కడా మనుషులు ! అందమైన వాడని చంద్రుడ్ని చూసి అంతా గొడవపడతారు తారలు అన్నీ వాడ్ని, వాడి అందాన్ని చూసి తన్మయత్వం చెందిపోతాయి. కాని వాడు ? ఒక్క తారనీ చేరక అనుభవించక కోరికల్ని దిగమింగుకొని మొహాన పింపుల్సుతో కూడిన మచ్చని మొలిపించుకున్నాడు. గోపీ బుగ్గలమీద పింపుల్సు లేవుగాని హృదయంనిండా కోరిక మాత్రం ఉంది!

ఇంతలో వెనుకనుంచి భుజం తడుతూ ఒక చెయ్యి - కాదు - గోపీ వెతుకుతూన్న తీగ! వెనక్కి తిరిగిన గోపీకి కనిపించేడు సుందరం. "ఏరా ? మర్చిపోయేవేంటి నన్ను? అప్పుడే యింజనీరింగ్‌లో చేరగానే కళ్లు నెత్తికెక్కేయి నీకు" అన్నాడు వాడు నవ్వుతూ.

"అబ్బే, అదేంలేదు ..నిన్ను నే చూడ్లేదు . అసలు నీ కోసమే అనుకుంటున్నాను. ఏమిటి సంగతి ? ఏంచేస్తున్నావ్ ?" అనడిగాడు గోపి.

"ఏముంది . కోమటి గుమాస్తాగా అందాకా చేరేను" అన్నాడు వాడు

"కాఫీ తీసుకుందాం పద" అంటూ హోటల్లోకి తీసుకెళ్లాడు గోపీని

"అబ్బే యింటికెళ్లి భోంచెయ్యాలి, యిప్పుడు కాఫీ దేనికి ?" అన్నాడు గోపి

"నువ్వు పార్టీ యివ్వకపోయినా, పెద్ద వాడివి అవుతూన్నందుకు నేనే యిస్తాగా " అంటూ రెండు కాఫీలు ఆర్డరిచ్చేడు సుందరం.

"ఊఁ ..బాగా చదువుతున్నావా?"

"ఏదో యింతకీ నీ పాత వ్యవహారాలెలా ఉన్నాయ్ ?" అడుగుదామని అనుకున్న విషయాన్ని అనుకోకుండా అడిగాడు గోపి

"ఓ ..అవా ? మనకేం గురూ . అరితేరిపోయేం ... ఈ మధ్య పదిహేను రోజుల క్రితం మరో కొత్త కేసు – " అంటూ నవ్వేడు కాఫీ త్రాగుతూ "గొప్పగా పడతావురా నువ్వు నాకే తలా – తోకా తెలియటంలేదు ఆ విషయంలో!" మొహమాటంగా మొహం పెడుతూ అన్నాడు గోపి.

"దానికేముందిలెద్దూ . అయినా యింజనీరువయేక నీ కాళ్లదగ్గరకొస్తారు ... ఏం ? అలా అడుగుతున్నావ్ ? ఎవరైనా .. కొంప తీసి-!?" అంటూ సుందరం నవ్వి లేచాడు.

ఉన్నారన్నట్లు తలూపేడు గోపి. యిద్దరూ బైటకొచ్చారు "ఊఁ ఎవరు ? ఎంతదాకా వచ్చింది ? పెళ్లీ గిళ్లీ అంటోందా?" అనడిగాడు సుందరం సిగరెట్టు ముట్టిస్తూ.

"రాధ అని - మహారాణీపేట. ."

"ఏమిటి - మహారాణీపేట రెండో సందు కొసాయిల్లు ?"

"అవును"

శ్రీరస్తు | వివాహం | శుభమస్తు



నా తృతీయ పుత్రిక చి॥ సౌ॥ S. కౌశల్యకు

చి॥ P. A. వేణుగోపాల్ B. Sc

అను వరునకు 7—12—75 తేదీన జరిగిన వివాహమహోత్సవ శుభ సమయమున బంధుమిత్రులు, పెద్దలు అందరూ వచ్చి వధూవరులను ఆశీర్వదించి ముహూర్తమును జయప్రదం గావించినందుకు నా పరిపూర్ణ ఆనంద కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము.

ఇట్లు, తమ భవదీయుడు,

మద్రాసు. ఎస్. రాజేశ్వరరావు (సంగీత దర్శకుడు)



సంక్రాంతి పండుగ సందర్భములో

సరికొత్త స్టాకు వచ్చినది. పట్టుచీరెలలో బెంగుళూరు, బెనారస్, కంచి, ఆరణి ధర్మవరం పోచంపల్లి, గద్వాల, పటోలా, నైలెక్స్, చిఫాన్, చినాన్, వూలి - వూలి, 100% పోలియస్టరు చీరలు మరియు యింకా యెన్నో క్రొత్త రకాలకు

దయచేయండి.

మీ అభిమాన వస్త్రాలయం

శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్స్,

కొత్తగూడెం.

BAP.


## ప్రోగ్రస్

"అత్తగారు విధవావిడ—?"

"అవును"

"చంపేసేవ్. పదిహేను రోజుల క్రితం కొత్త కేసన్నా, అదే యిది! యింకేం లైన్ క్లియర్. నాతో కాంపిటీషన్ కొస్తున్నావా? నే చెప్పినట్లు చెయ్యి. వెరీ ఈజీ! కాని మా సరదాగా మాట్లాడుతుందిలే—" అన్నాడు సుందరం సిగరెట్ పఫ్ మాటకి మాటకి మధ్య కొంచెం కొంచెంగా వదులుతూ.

ఆశ్చర్యంతో కళ్లు తిరిగిపోయినంతయింది గోపీకి. రాధ అలాటిదా? అందంగా అమాయకంగా, మంచితనం మొహంలో కనిపిస్తూ ఉంటుంది??

"ఇంతకీ రాధ నీతో మాట్లాడుతుందా?" ముద్దాయిని ప్రాసిక్యూట్ చేస్తున్నట్లు మొదలెటాడు సుందరం.

"హాస్యమాడుతుంది... వాళ్ళమ్మగారు, మా అమ్మగారు ఫ్రెండ్స్. ఈమధ్యనే వచ్చేరుట ఈఊరువాళ్ళు. వాళ్ళ నాన్నగారు పోయేరు... పెన్షనేదో వస్తుందిట...దాంతో తల్లీ, పిల్లా—"

"ఓం... అదంతా తెలుసు. అయితే ఓ పనిచేయ్. తిన్నగా రేపుదయం వాళ్లింటికి కెళ్లిపో వాళ్ళమ్మగారితో మీ అమ్మగారు ఎందుకో పిలుస్తున్నారని చెప్పు యిప్పుడేనా అని అడుగుతుంది అవునను ఆమెతో కొంత దూరం నడువు... నేనొస్తా మీరు నడుస్తూ ఉండండి— అను తిన్నగా వాళ్లింటికెళ్లి తలుపు గడియ పెట్టేయి రాధ ఆశ్చర్యపోతుంది ఏం మాట్లాడకుండా చెయ్యి పట్టుకో ఏమీ అనదు .. నాదీ హామీ" అడ్డూ - ఆపూ లేకుండా చెప్పుకుపోయేడు సుందరం.

"మా అమ్మగారు పిలవలేదని చెప్పేస్తారుగా—"

"దానికి యింటిదగ్గర యివాళ రాత్రే చిన్న ప్లాటు వెయ్యి"

"మా అమ్మా - ఆవిడా పురాణం చదువుతూంటారు, అప్పుడప్పుడు మా యింటి దగ్గర—"

"యింకేం పురాణానికీ రమ్మన్నారని చెప్పు— నువ్వు నీ పురాణం కానియ్—"

"యింతకీ నువ్వు?" అని ఆపేడు

"నేనా? చాలా సింపుల్ మా పాపు

కారు వాళ్లన్నయ్యగారింటికి డబ్బిమ్మని పంపించేడు నన్ను వెళ్తున్నప్పుడు వీధిలో నుంచుంది చూసేను చూపులో పోల్తేను పడే వ్యవహారమే అని రిటర్న్‌లో వెళ్లి దాహంగా ఉంది మంచినీళ్ళు కావాలన్నా. . మిగతావన్నీ మామూలే . మంచి నీళ్లు ఎంత మంచివనుకున్నావ్! బ్రతకడానికే కాదు బ్రతుకులో చాలా వ్యవహారాల్లో ఉపయోగపడతాయి ఓ వారం ఆ తర్వాత మఖాం మహారాణీపేటే –''

''వాళ్లమ్మగారు లేరూ యింట్లో ? వీధిలో వాళ్లెవరూ చూళ్లేదూ ??''

''నవ్వుత్తి అమాయకుడివి గురూ – మనం వెళ్లినప్పుడు వాళ్లకి అదే పనేంటి ? వాళ్లమ్మగారవేళ లక్కీగా లేరు '' అని వాడంటూ ఉంటే ''షావుకారు నీకోసం చూస్తున్నారు'' అన్నాడు ఎవడో కుర్రాడువాడ్ని పలకరిస్తూ. ''వస్తున్నానని చెప్పు'' అని సుందరంవాడ్ని పంపించేడు

''ఇతగాడు పనెంత వేగంచేస్తే అంత వేగం పిలుస్తాడు–ఎగ్గొట్టడమే వీడికి ఉత్తమం – వస్తా గురూ .. ఏం జరిగిందీ చెప్పు – మళ్లీ కలుస్తావ్‌గా శెలవలెన్నాళ్లు ??'' తిరిగేడు సుందరం

''మరోవారం ఉంటాం - కలుస్తాను–'' అని గోపీ అంటూ ఉంటే బజార్లోకి పోయేడు సుందరం.

నమ్మాలో - నమ్మక్కర్లేదో అయోమయంగా ఉంది గోపీకి సుందరం ఏమి కాదన్నట్లు చెప్పాడు విషయం అయినా వాడు లోకంలో బతకగలిగిన మనిషి. నోటితో బతికేస్తాడు వాడు తెలివి మెదడులోకాదు వాడికుంది – నోట్లో మనోశిఖరంలోంచి 'చదువు' ఉపనదిలా కొట్టుకొస్తున్నా బలవత్తంగా దాన్ని కోరికల సంద్రంలోకి తొందరగా , కలిపేసి యిల్లు చేరేడు గోపి

టైము ఎనిమిది దాటింది ''ఏరా? లేటయింది ?'' అనడిగేరు నాన్నగారు తను యింట్లోకి ఎళ్లేడో లేదో — మధురమైన ఆలోచనలకి మధ్యస్తంగా

''ఓ ఫ్రెండ్ కనిపించేడు...'' అన్నాడు గోపి తటాపటాయిస్తూ

''సరే భోంచెయ్యి – యిప్పటిదాకా చూసి తినేసాను — '' అన్నారు నాన్నగారు

''నువ్వే తెలుసుకుంటావని ఊరుకున్నా శెలవలన్నీ అయిపోతున్నాయి ఆ సూర్యం చూడు శలవల్లో కష్టపడి ఎలా చదువుతున్నాడో! చదువు గుంటపెట్టి గంట వాయిస్తున్నావు సీటు రాగానే సరా, డిస్టింక్షన్ తెచ్చుకోవద్దూ '' అంటూ తగులుకున్నారు నాన్నగారు గోపీ భోంచేస్తూవుంటే — గోపీ అమ్మ ''భోంచెయ్యనివ్వండి వాడ్ని—'' అంది. ''ఒక్క కొడుకని గారాబం చేస్తే భవిష్యత్తు తగలడుతుంది —'' అంటూ సావిట్లోకి వెళ్లిపోయేరు నాన్నగారు ''ఆయనంతేరా ... తిను—'' అంటూ పెరుగు వడ్డించింది గోపీ అమ్మ

చిన్నపిల్లలు చదువుతూన్నట్లు నటించేలా ఓ గంట పుస్తకం తిరగేసి పడుకున్నాడు గోపి రేపు ఆపనేదో చేసేసి సీరియస్‌గా మొదలెట్టాలని డెసిషన్ తీసుకొని శాంతింప చేసుకున్నాడు తనని తాను. అన్నిట్లోనూ వుండాలి మనిషి అన్నవాదమే కలతనిద్రనైనా ప్రసాదించింది అతనికి

రాధ, వాళ్ళమ్మగారు, సుందరం అర్థం పర్థంలేని పరిస్థితుల్లో కలలో మెదిలేరు అతనికి

పదిగంటలదాకా తననీ, తన రూపాన్నీ అద్దానికీ, దువ్వెన్నకీ అంకితం చేసేడు గోపి నాన్నగారు ఆఫీసుకెళ్లేక బయల్దేరాడు గోపి. రాధవాళ్లిళ్ళు లోపల గడియ వేసుంది తలుపు కొట్టేడు కొంచెం ఆలోచించి రాధ వచ్చింది.

'మీరా ? ఊరకరారు—అమ్మ లేదు—'' అంది తలుపు తీస్తూనే

''అయితే వెళ్లిపోతా—'' అని వెనక్కి తిరిగాడు గోపి.

''అమ్మ లేకపోతే రారా ?'' అని వెర్రిగా తనని చూసి ''రండి'' అన్నట్టు కళ్లతో సంజ్ఞ చేసింది రాధ

పెద్ద పెద్ద అంగలలో పరిగెట్టుకెళ్లి పత్రిక తీసుకొచ్చి యిస్తూ, ''కూర్చుని చదువుతూండండి, కాఫీ కలుపుతా– ' అంది రాధ కళ్లతో చూస్తున్న అక్షరాల అర్థాలని మెదడు చెప్పడంలేదు లోపలకెళదామన్న ఆలోచన నుంచి అతన్ని అతనే లాగుకొని కుర్చీకి అతుక్కుపోయాడు. రాధ కప్పు – సాసరుతో కాఫీ యిచ్చింది

''పంచదార చాలిందా ?'' అని అడిగింది రాధ

చాలిందన్నట్లు తల్వూపేడతను.

''బావుందా కాఫీ ?''


బావుందన్నట్లు తలాడించాడతను.

''యిదేమన్నా యింటర్వ్యూవా?మాట్లాడ్డానికలా భయపడతారేం ?'

''యింటర్వ్యూ లాటిదే'' అన్నాడతను అనుకోకుండా.

''నిజమే, పెళ్లి యింటర్వ్యూ'' అని నవ్వుతూ ''అర్థం అయిందా ?'' యిలా మాట్లాడుతున్నానని సిగ్గులేదీ అమ్మాయి అనుకోకండి– మా అమ్మ మీ వాళ్లతో మాట్లాడ్డానికి వస్తానంది . . '' అంటూ లోపలికి పరిగెట్టింది రాధ.

కాఫీ కప్పు టేబిలు మీద పెట్టి ఏం చెయ్యాలో తెలీక కాసేపు అలాగే నిలబడ్డాడు



ఓరి మీ అయోమయం పాడుగానూ .. దేవుడికి కొబ్బరికాయి కొట్టేముందు పిలకవుండాలంటే కొబ్బరికాయకు అన్నానుగాని మీకుకాదు....

మాయ

గోపి. లోపల్నుంచి రాధ రాలేదు. తలుపు సందులోంచి తొంగి చూస్తోంది. ఆ చూపులో 'చెడు' ఏమీ కనిపించలేదతనికి. చొరవ తీసుకొని మాట్లాడ్డమే కాని మంచి తనం లేకపోవడం కాదు అన్నట్లుంది ఆ చూపు. గోపీ తత్వం వాళ్లమ్మగారి ద్వారా తెలుసుకొని తనే చెప్పేసింది. రాధ సిగ్గు విడిచి. రాధకి తనకి పెళ్లి ?? ఆ ఉద్దేశ్యం అతనిలో ఏ కోశానా లేదు. ఆమెమీద చెడ్డగా ఆలోచించి, అన్యాయం చేసే మనస్తత్వమే ఉందికాని పెళ్లాడి ఉద్ధరించే ఉద్దేశం అతనిలో లేనేలేదు. అన్యాయం అది అనిపించిందతనికి ఆమెకి ఆ ఉద్దేశ్యం లేకుండా చెయ్యాలి అనుకున్నాడతను. చెడప గలిగే మొగాళ్ల దారేవేరు తనా కోవకి చెందదు "వస్తాను" అని వచ్చేసేడు గోపి. మనసులోని చెడ్డ మోటివ్ తలుచుకొని సిగ్గుపడ్డాడతను! పెళ్లాడాలన్న మంచి ఉద్దేశ్యంతో సిగ్గుపడలేదు రాధ!

శలవలింకా మూడ్రోజులున్నా చదువుకుంటానని ఆవేళ బయల్దేరాడు గోపి నాన్నగారు "వాడ్ని వెళ్లనీ– పరీక్షలయేక కావలిస్తే వస్తాడు–" అన్నారు వాళ్లమ్మగారితో. సెషనల్సులో మార్కులు బాగా రావన్న మాట ఖాయం కేవలం తన చేతులారా తనే చేసుకున్నందుకు బాధపడ్డాడు గోపి. ఆడవాళ్ల వేటలో దెబ్బతినేది వేటగాడేననిపించిందతనికి. చదువు పాడు చేసుకున్నవారెంతమందో అని విన్నాడిదివరకు – యిప్పుడు తనూ ఒకడైపోయేడు బుద్ధి తెచ్చుకొని బస్సెక్కేడు సామాన్లతోపాటు. సూర్యంగాడు సూర్యుడిలా ప్రకాశిస్తాడు శలవల్లో, చదవడంమూలాన. "వాడికి చెప్పకుండా అందుకేగా బయల్దేరింది... మూడ్రోజులు కష్టపడాలి. క్లాస్ మేట్స్ ఎవరూ రారు యింకా . హాస్టలు ఖాళీగా నాకోసమే ఉంటుంది" అనుకుంటూన్న గోపీ ఆలోచనలకి బ్రేకు పడింది, బస్సు డ్రైవరు ఎయిర్ బ్రెక్ వెయ్యడంతోటే ముందుకు తూగి మళ్లీ సర్దుకున్నాడు గోపి. వెనక్కి తిరిగేడు .. రెండు సీట్లో వెనకాల కళ్లు తిరిగించే ఒక అందం! ఆమె ధరించింది యవ్వనాన్నే! పూల గుబాళింపులా ఆమె ఆకర్షణని వెదజల్లింది ఆర్ట్సు కాలేజీకి ఆమె అలంకారం అని అతనికి తెలియకపోయినా జోగొట్టి నిద్రపుచ్చిన కోరికల్ని అలారం కొట్టి మరీ ఆమె మేలు కొలిపిందని మాత్రం అతనికి తెలుసు!!

అమ్మాయిలతో, అబ్బాయిలతో, వాళ్ల మధ్య ఆకర్షణలతో బస్సు వేగాస్తుందుకుంది.

